News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :110 | ఖమ్మం | శుక్రవారం, జూన్ 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఉద్యోగులకు రెండు డీఏలు

- వెంటనే ఒకటి.. ఆర్నెల్ల తర్వాత మరొకటి
- నెలకు రూ. 700 కోట్ల చొప్పున బకాయిల చెల్లింపు
- ఉద్యోగి భాగస్వామ్య చెల్లింపుతో వైద్య చికిత్సలు
- సీఎస్ ఛైర్మన్‌గా ప్రత్యేక ట్రస్ట్
- మహిళా సంఘాల సభ్యులు మృతిచెందితే రూ. 10 లక్షలు
- హ్యామ్ విధానంలో రోడ్లకు పచ్చజెండా
- మెట్రో రెండోదశ విస్తరణకు ఆమోదం
- మంత్రిమండలి భేటీలో కీలక నిర్ణయాలు



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మంత్రిమండలి శుభవార్త చెప్పింది. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలలో రెండింటిని చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్య ట్రస్టు ఏర్పాటు చేయడానికి నిర్ణయంతీసుకుంది. ప్రతినెలా రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. స్వయం సహాయక బృందాల్లోని సభ్యులు చనిపోతే.. వారి కుటుంబాలకు నేరుగా ప్రభుత్వమే రూ.10 లక్షలు చెల్లించాలని నిర్ణయించింది. కొత్తగా 86.1 కి.మీ. మేర మూడు మార్గాల్లో మెట్రో నిర్మాణాన్ని రూ.19,579 కోట్లతో చేపట్టేందుకు ప్రభుత్వం ఆమోదించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సుమారు ఐదున్నర గంటల పాటు క్యాబినెట్ సమావేశం జరిగింది. స్వల్ప అస్వస్థత కారణంగా అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ ఈ సమావేశానికి హాజరు కాలేదు. మిగిలిన మంత్రులందరూ పాల్గొన్నారు. ఇందులో తీసుకున్న నిర్ణయాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. త్వరలో మరోసారి మంత్రివర్గం సమావేశమవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. క్యాబినెట్‌లో మొత్తం 70కి పైగా అంశాలపై చర్చించారు. "మంత్రి మండలి సమావేశంలో ఉద్యోగులకు అనుకూలంగా సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నాం. ఉద్యోగులను సొంత బిడ్డలుగా పరిగణిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు సీఎంకు, మంత్రిమండలికి ధన్యవాదాలు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన క్యాబినెట్ సబ్‌కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించి అందులోని అంశాలకు ఆమోదం తెలిపాం. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కష్టపడుతున్న ఉద్యోగుల యోగక్షేమాల కోసం, అవసరాలు తీర్చేలా నిర్ణయాలు తీసుకున్నాం. డీఏ కోసం ఉద్యోగ సంఘాలు ఎదురుచూస్తున్నాయి. ఉద్యోగుల డిమాండ్లపై మే 6న ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ తన నివేదికను సమర్పించింది. ఉద్యోగులు ఇచ్చిన 57 డిమాండ్లను పరిశీలించిన మంత్రివర్గం.. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం

వివరాలు 2లో..




# దయ్యాలు.. కోవర్టుల పంచాది పెండింగ్!

## ఈ నెల 11 తర్వాతే ఇష్యూపై క్లారిటీ

10న అమెరికా నుంచి హైదరాబాద్‌కు కేటీఆర్

11న కేసీఆర్ ను విచారించనున్న కాళేశ్వరం కమిషన్

- నోటీసులపై ఫాంహౌస్ లో ప్రిపేర్ అవుతున్న కేసీఆర్
- జాగృతి విస్తరణ పనుల్లో ఎమ్మెల్సీ కవిత బిజీ
- కవితకు షోకాజ్ నోటీసులిస్తారంటూ మీడియాకు లీకులు

వివరాలు 2లో..

# మళ్లీ కరోనా కలకలం...

## 24 గంటల్లో 564 కొత్త కేసులు.. ఏడుగురి మృతి

- భారత్‌లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కు చేరిక
- కేరళలో అత్యధికంగా 1,487 యాక్టివ్ కేసులు

దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టినట్లు కనిపించిన మహమ్మారి, ఇప్పుడు మళ్లీ విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది, మరణాలు కూడా నమోదవుతున్నాయి .కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన

వివరాలు 2లో..



### బక్రీద్ వేళ కొందరు గోవులను దొంగ చాటుగా కబేళాలకు తరలించే అవకాశం ఉంది



- గో సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పవన్ కల్యాణ్ సూచన
- గోవులను పవిత్రంగా భావించే మన సంస్కృతిని కాపాడుకోవాలి
- గోవధ చట్టరీత్యా నేరం, దాన్ని అరికట్టాలి
- బక్రీద్ సందర్భంగా అక్రమ రవాణా జరగకుండా చూడాలి
- అధికారుల చర్యలకు ప్రజలు పూర్తిగా సహకరించాలన్న పవన్

వివరాలు 2లో..

# బెంగళూరు తొక్కిసలాట: కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- ఆర్సీబీ విజయోత్సవాల్లో 11 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు
- బెంగళూరు తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు సుమోటో విచారణ
- రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన ఉన్నత న్యాయస్థానం
- తదుపరి విచారణను జూన్ 10వ తేదీకి వాయిదా



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, ప్రభుత్వ తీరుపై ఆరా తీసింది.

అడ్వకేట్ జనరల్ సమర్పించిన స్టేటస్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకున్నామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. "మేము మా అభిప్రాయాలను అడ్వకేట్ జనరల్‌కు తెలియజేశాం. ఆయన దాఖలు చేసిన స్టేటస్ రిపోర్ట్‌ను రికార్డులోకి తీసుకున్నాం. ఈ సుమోటో కేసును రిట్ పిటిషన్‌గా నమోదు చేయాలని రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసు తదుపరి విచారణను జూన్ 10వ తేదీ మంగళవారానికి వాయిదా వేసింది.

చిన్నస్వామి స్టేడియం వద్ద వేలాది మంది అభిమానులు గుమికూడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దురదృష్టకర ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఘటన అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మృతుల కుటుంబాలకు తక్షణమే రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ ఘటనపై మేజిస్ట్రీరియల్

వివరాలు 2లో..

# మొక్కలు పెంచకుంటే జరిగేది ఇదే!



- ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్
- హైదరాబాద్ గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమం
- మొక్కల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు ధరించాల్సి వస్తుందని ఆవేదన

వివరాలు 2లో..

# వాళ్లు చిన్న పిల్లకాయలా... మరి నువ్వు కూడా చిన్నపిల్లాడివేనా జగన్ రెడ్డీ?

- జగన్‌పై ఆనం వెంకటరమణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజం
- గంజాయి, రేప్ కేసుల నిందితులను చిన్నపిల్లలనడంపై మండిపాటు
- చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదన్న ఆనం
- 31 కేసుల్లో వాయిదాలు తీసుకుంటున్నారని జగన్‌పై ఆరోపణ
- లీగల్ ఫీజుల కోసమే రూ.6,904 కోట్లు ఖర్చు చేశారని విమర్శ
- కేసులు తేల్చుకున్నాకే టీడీపీ గురించి మాట్లాడాలని హితవు



మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గంజాయి, పోలీసులపై హత్యాయత్నం, మహిళలపై అత్యాచారాలు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని జగన్ 'చిన్న పిల్లకాయలు'గా అభివర్ణించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "గంజాయి, హత్యాయత్నాలు, రేపులు చేసేవారు చిన్న పిల్లకాయలైతే, మరి నువ్వు కూడా చిన్నపిల్లవాడివేనా జగన్ రెడ్డీ?" అని ఆనం సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు గురించి మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని హితవు పలికిన ఆనం, "మా అధినేతను నడిరోడ్డుపై కొట్టాలన్న

వివరాలు 2లో..

# మళ్లీ కరోనా కలకలం...

- మొదటి పేజి తరువాయి

వివరాల ప్రకారం... నిన్నటి వరకు 4,302గా ఉన్న యాక్టివ్ కేసుల సంఖ్య, ఈరోజు 4,866కు చేరింది. కేవలం 24 గంటల వ్యవధిలో 564 కొత్త కేసులు నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇదే సమయంలో గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా ఏడుగురు కోవిడ్ కారణంగా మరణించారు. మృతుల్లో ఢిల్లీకి చెందిన ఐదు నెలల చిన్నారి కూడా ఉండటం తీవ్ర విచారకరం. ఆ చిన్నారికి ముందే శ్వాసకోశ సమస్యలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన ఆరుగురు మృతులు వృద్ధులు కాగా, వీరు మధుమేహం, అధిక రక్తపోటు, న్యూమోనియా వంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని సమాచారం. మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో చెరో ఇద్దరు చనిపోయినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 1,487 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ (562), పశ్చిమ బెంగాల్ (538), మహారాష్ట్ర (526), గుజరాత్ (508) రాష్ట్రాలు నిలిచాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఒక్కరోజే 105 కొత్త కేసులు వెలుగుచూడటం గమనార్హం. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు మొత్తం 44 కోవిడ్ సంబంధిత మరణాలు నమోదయ్యాయని, వీరిలో ఎక్కువ మంది ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారేనని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.ప్రస్తుతం నమోదవుతున్న కేసుల్లో చాలా వరకు స్వల్ప లక్షణాలతో ఉన్నాయని, బాధితులు హోమ్ కేర్‌లోనే కోలుకుంటున్నారని ఆరోగ్య అధికారులు చెబుతున్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అలాగే దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనారోగ్యంగా ఉన్నప్పుడు రద్దీ ప్రదేశాలకు వెళ్లవద్దని సూచించారు. శ్వాసకోశ సంబంధిత లక్షణాలు కనిపిస్తే, పరిస్థితిని గమనిస్తూ, లక్షణాలు తీవ్రమైతే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని కోరారు. తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అధికారిక సమాచార వనరులపైనే ఆధారపడాలని అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వాళ్లు చిన్న పిల్లకాయలా... మరి నువ్వు కూడా చిన్నపిల్లాడివేనా జగన్ రెడ్డీ?

- మొదటి పేజి తరువాయి

నిన్ను దేనితో కొట్టాలి? 31 కేసులు పెట్టుకుని, విచారణకు హాజరుకాకుండా వాయిదాలతో తప్పించుకు తిరుగుతున్న నిన్ను చెప్పుతో కొట్టాలా?" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. జగన్ ఓటమిపాలై సంవత్సరం గడిచినా ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదని, ఎవరితో ఎవరిని పోల్చాలో కూడా తెలియడం లేదని ఎద్దేవా చేశారు. తన హయాంలోనే కొందరిపై కేసులు నమోదు చేసి, ఇప్పుడు వారిని పరామర్శించడానికి తెనాలి వెళ్లినప్పుడు ప్రజలు "సీఎం సీఎం" అనడానికి బదులు "ఛీఎమ్ ఛీఎమ్" అన్నారని, ఇది జగన్‌కు సిగ్గుచేటని అన్నారు. వైసీపీ కార్యకర్తలకు జగన్ ఎలాంటి విలువలు నేర్పుతున్నారని ఆనం ప్రశ్నించారు. "రేపులు చేయండి, దొంగతనాలు చేయండి, పోలీసులపై హత్యాయత్నాలు చేయండి, మీరు జైలుకు వెళితే నేను వచ్చి పరామర్శిస్తా అని చెబుతున్నారా?" అని నిలదీశారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతూ పోలీసులపై విమర్శలు చేయడం సరికాదన్నారు. అంబటి రాంబాబు పోలీసులను చూసి పళ్లు కొరకడంపై స్పందిస్తూ, "పళ్లు ఊడగొడతారు జాగ్రత్త" అని హెచ్చరించారు. చంద్రబాబును రోడ్డుపై కొట్టాలన్న వ్యాఖ్యలకు జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌పై కేసులు నమోదై 5000 రోజులు గడిచిందని, దమ్ముంటే కోర్టుకు వెళ్లి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకున్న తర్వాతే చంద్రబాబు గురించి మాట్లాడాలని ఆనం సవాల్ విసిరారు. 3,452 సార్లు కోర్టు వాయిదాలు తీసుకోవడం ప్రపంచ రికార్డని, లీగల్ ఫీజుల కోసమే జగన్ రూ.6,904 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. "రోజుకు కోటి 39 లక్షలు ఖర్చుపెట్టి జైలుకు పోకుండా బయట ఉంటున్నావు. నీ కేసులు తేల్చుకునే దమ్ము లేదు కానీ, మా నాయకుల గురించి మాట్లాడతావా?" అని ప్రశ్నించారు. ఆరు నెలల్లో తన కేసుల విచారణ పూర్తి చేయమని కోర్టును అడిగే ధైర్యం జగన్‌కు ఉందా అని నిలదీశారు.

# మొక్కలు పెంచకుంటే జరిగేది ఇదే!

ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు నాటడంపై నిర్లక్ష్యం వహిస్తే, భవిష్యత్ తరాల వారు స్వచ్ఛమైన గాలి కోసం ఆక్సిజన్ మాస్కులు ధరించి తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో విఫలమైతే మానవాళి అనేక రకాల నూతన వ్యాధుల బారిన పడుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, మొక్కలు నాటడాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారానే పర్యావరణ సమతుల్యతను కాపాడుకోగలమని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందించగలమని ఆయన తెలిపారు. పర్యావరణ హిత చర్యలకు ప్రతి పౌరుడు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# చంద్రబాబు బూట్లు తుడుస్తానన్న కొడాలి నాని ఎక్కడ?..

గుడివాడలో తాను ఓడి, కుప్పంలో చంద్రబాబు విజయం సాధిస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడమే కాకుండా.. చంద్రబాబు బూట్లు శుభ్రం చేస్తానని గతంలో సవాల్ విసిరిన మాజీ మంత్రి కొడాలి నాని ఏడాది కాలంగా ఎక్కడ దాక్కున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రశ్నించారు. నిన్న గుడివాడ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడాలి నాని గుడివాడ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, దానికి ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. మంత్రిగా ఉన్న సమయంలో నాని అధికారాన్ని దుర్వినియోగం చేసి అవినీతి ద్వారా భారీగా సొమ్ము కూడబెట్టుకున్నారని ఎమ్మెల్యే రాము ఆరోపించారు. చేసిన తప్పులకు సిగ్గుపడి, పశ్చాత్తాపం చెందాల్సింది పోయి ఇంకా నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గుడివాడ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు సాగించిన అరాచకాలు, దుర్మార్గాలకు గత సంవత్సరం ఇదే రోజున ప్రజలు తమ ఓటు ద్వారా సరైన తీర్పు ఇచ్చారని, దానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి 'వెన్నుపోటు దినం' అంటూ రోడ్ల మీదకు రావడం దారుణమన్నారు. గడిచిన 20 ఏళ్లుగా గుడివాడ శాసనసభ్యుడిగా కొడాలి నాని అవలంబించిన మోసపూరిత, వెన్నుపోటు రాజకీయాలకు ఆయన జవాబు చెప్పగలరా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వ వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి, అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ఇప్పుడు రోడ్లెక్కి నాటకాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.

# ఉద్యోగులకు రెండు డీఏలు

కొన్ని అంశాలను ఆమోదించింది. మరికొన్నింటిని పరిశీలనకు స్వీకరించింది. ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక భారాన్ని లెక్కలు కట్టి ప్రస్తుతానికి రెండు డీఏలు చెల్లించాలని నిర్ణయించాం. 2023 జనవరి 1 నుంచి బకాయి ఉన్న డీఏల్లో ఒక డీఏను వెంటనే చెల్లిస్తాం. అప్పటి నుంచి బకాయి ఉన్న ఎరియర్స్‌ను 28 వాయిదాల్లో ఇస్తాం. మరో డీఏను ఆర్నెల్ల తర్వాత చెల్లించాలని క్యాబినెట్ నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం వారు నెలకు రూ.500 చొప్పున చందా చెల్లిస్తే.. దానికి సమాన వాటాను ప్రభుత్వం చెల్లించి.. ఆ మొత్తంతో ఆరోగ్య ట్రస్టును ఏర్పాటు చేస్తాం. ఈ ట్రస్ట్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా అధికారులు, ఉద్యోగులు సభ్యులుగా ఉంటారు. ఆరోగ్యపరమైన సమస్యలను ఈ ట్రస్టు ద్వారా పరిష్కరించే వెసులుబాటు కల్పిస్తాం.

**ప్రాధాన్యక్రమంలో బకాయిల చెల్లింపు**

ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల బకాయిలు గత ప్రభుత్వం నుంచి మాకు వారసత్వంగా వచ్చాయి. ఈ బిల్లులను ప్రాధాన్యక్రమంలో ప్రతి నెలా రూ.700 కోట్లకు తగ్గకుండా చెల్లిస్తాం. సచివాలయంలో ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల కోటా 12.5 శాతానికి, ఉద్యోగుల మెడికల్ ఇన్‌వాలిడేషన్ కమిటీ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇక నుంచి పదవీ విరమణ చేసిన ఉద్యోగులను తిరిగి తీసుకోకూడదన్న ప్రతిపాదనకు మంత్రిమండలి అంగీకరించింది. గ్రామపంచాయతీల గ్రేడింగ్ ప్రకారం కార్యదర్శులకు గ్రేడింగ్ ఇవ్వనున్నాం. డీపీసీ రెగ్యులర్‌గా నిర్వహించి, పదోన్నతులు వచ్చేలా నిర్ణయాలు చేశాం. ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఉద్యోగులను వెనక్కు తీసుకురావడంతో పాటు కారుణ్య నియామకాలన్నీ వేగంగా పూర్తిచేస్తాం. కొత్తగా నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు మంత్రి మండలి నిర్ణయించింది. అంగన్‌వాడీలకు పదవీ విరమణ ప్రయోజనాలు పెంచేందుకు సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. వారి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను రూ.2 లక్షలకు పెంచాలని తీర్మానించింది. ఉద్యోగుల అద్దె వాహనాల బిల్లులు వెంటనే చెల్లించడంతో పాటు అద్దె పెంచే విషయమై సానుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. జాయింట్ స్టేట్ కౌన్సిల్, అసోసియేషన్లను గుర్తించడానికి ప్రభుత్వం అంగీకరించింది. జీవో 317లో ఇంకా కొన్ని కేటగిరీలను చేర్చాలని నిర్ణయించింది.

**బీమా కింద రూ.38.5 కోట్లకు ఆమోదం**

భద్రాద్రి కొత్తగూడెంలోని ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరు పెట్టేందుకు మంత్రి మండలి తీర్మానం చేసింది. స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే, వారికి రూ.10 లక్షల బీమా ఇచ్చే కార్యక్రమం ఉండేది. ఇకపై ఇన్సూరెన్స్ ద్వారా కాకుండా.. వారికి ప్రభుత్వమే నేరుగా రూ.10 లక్షలు చెల్లించాలని నిర్ణయించాం. గత ఏడాది 385 మంది చనిపోయారు. వారికి రూ.38.5 కోట్ల నిధులు చెల్లించేందుకు మంత్రిమండలి ఆమోదించింది. ఈ విధానాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తాం. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయి. గతంలో పాలకులు వారి ఫాంహౌస్‌లకు అనుకూలంగా రోడ్లు వేసుకున్నారు. మా ప్రభుత్వం ప్రతి గ్రామంలో రోడ్డు, గ్రామాల నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్లు, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు నిర్మించనున్నాం. ఆర్ అండ్ బీ కింద 5,190 కి.మీ, పంచాయతీరాజ్ కింద 7,947 కి.మీ రోడ్లు మొదటి విడతలో హ్యామ్ విధానంలో నిర్మిస్తాం.

## బెంగళూరు తొక్కిసలాట: కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

విచారణకు కూడా ఆదేశించారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు వస్తారని ప్రభుత్వం ఊహించలేకపోయిందని ఆయన అన్నారు.

ఈ విషాద ఘటనపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రతిపక్ష నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ దుర్ఘటన "హృదయ విదారకం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. మరోవైపు, జేడీ(ఎస్), బీజేపీ నేతలు మాత్రం ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపిస్తూ, బాధ్యుల రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రస్తుతం ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవడంతో ప్రభుత్వ స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## బక్రీద్ వేళ కొందరు గోవులను దొంగ చాటుగా కబేళాలకు తరలించే అవకాశం ఉంది

గోవులను సంరక్షించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గోవులను పవిత్రంగా ఆరాధించే గొప్ప సంస్కృతి మన సమాజంలో ఉందని, అటువంటి గోమాతలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన అన్నారు. చట్టాలు కూడా గోవధను ఏమాత్రం అంగీకరించవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఓ ప్రకటన చేశారు. "గోమాతల సంరక్షణ కోసం ఇప్పటికే ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అధికార యంత్రాంగానికి ప్రజల నుంచి పూర్తి సహకారం అందాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి" అని తెలిపారు. గో సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ దీన్ని సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా బక్రీద్ పండుగ సమీపిస్తున్న తరుణంలో, కొందరు వ్యక్తులు గోవులను అక్రమంగా, దొంగచాటుగా కబేళాలకు తరలించే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని అరికట్టేందుకు అధికారులు ఇప్పటికే పలు జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ చర్యలకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గోవుల అక్రమ రవాణా లేదా వధకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు.

## ఎమ్మెల్యే మాగంటి ఆరోగ్యం అత్యంత విషమం

- మొదటి పేజి తరువాయి

భారాస నేతలు హరీశ్‌రావు, నామా నాగేశ్వరరావు, కేపీ వివేకానందగౌడ్, మాధవరం కృష్ణారావు, దాసోజు శ్రవణ్, పార్టీ కార్యకర్తలు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం హరీశ్‌రావు ఇతర నేతలు మీడియాతో మాట్లాడారు. మాగంటి కోలుకుంటున్నారని చెప్పారు. మీడియాలో తప్పుడు వార్తలు ప్రసారం చేయవద్దని కోరారు.

**కేటీఆర్ ఆరా...**

విదేశీ పర్యటనలో ఉన్న భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్... మాగంటి ఆరోగ్యంపై ఆరా తీశారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులతో, ఏఐజీ ఆస్పత్రి వైద్య బృందంతో ఫోన్‌లో మాట్లాడారు. అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నామని, ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడే అవకాశం ఉందని వైద్యులు కేటీఆర్‌కు వివరించారు. ఈ ఘటన నేపథ్యంలో అమెరికా పర్యటన కుదించుకొని కేటీఆర్ హైదరాబాద్ బయలుదేరుతున్నట్లు తెలిసింది.

## సచివాలయంలో సొమ్మసిల్లి పడిపోయిన మంత్రి కొండా సురేఖ

- మొదటి పేజి తరువాయి

ఆమెకు ప్రథమ చికిత్స అందించి, ఆహారం అందజేశారు. కాసేపటికి కొండా సురేఖ తేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రులందరూ సచివాలయానికి చేరుకున్నారు. మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు వెంటనే ఆమె వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## హైదరాబాద్ ట్రాలీ బ్యాగ్ హత్య కేసులో వీడిన మిస్టరీ.. నిందితుడిని గుర్తించిన పోలీసులు


హైదరాబాద్ నగర శివారు బాచుపల్లి ప్రాంతంలో తీవ్ర కలకలం రేపిన మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. ట్రావెల్ బ్యాగ్‌లో కుక్కి పడేసిన మహిళ మృతదేహం కేసులో సైబరాబాద్ పోలీసులు కీలక పురోగతి సాధించారు. మృతురాలిని, నిందితుడిని గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దారుణానికి పాల్పడింది నేపాల్ దేశానికి చెందిన ఓ యువకుడని, మరణించిన మహిళ కూడా అదే దేశానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. మృతురాలి పేరు తారా బెహరా (33), నిందితుడి పేరు విజయ్ తోఫా (30)గా తెలియజేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే... మే 23న నిందితుడు సదరు మహిళను హత్య చేసి, అనంతరం మృతదేహాన్ని ఒక ట్రావెల్ బ్యాగ్‌లో కుక్కి బాచుపల్లి-మియాపూర్ రహదారి సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పడేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. జూన్ 4న విజయదుర్గా ఓనర్స్ అసోసియేషన్ కాలనీలోని రెడ్డిస్ ల్యాబ్ ప్రహరీ గోడ వద్ద ఉన్న ట్రావెల్ బ్యాగ్ నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బ్యాగ్‌ను తెరిచి చూడగా, అందులో కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మహిళ మృతదేహం లభ్యమైంది. మృతురాలు మెరూన్ రంగు దుస్తులు ధరించి ఉందని, ఆమె వయసు సుమారు 25 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని అంచనా వేశారు. "మృతదేహాన్ని సుమారు 10-15 రోజుల క్రితం ట్రాలీ బ్యాగ్‌లో పెట్టి ఉంటారని భావిస్తున్నాం" అని ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. హత్య వేరే ప్రాంతంలో జరిగిన తర్వాత మృతదేహాన్ని ఇక్కడికి తీసుకొచ్చి పడవేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ కేసును ఛేదించేందుకు బాలానగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, కె. సురేశ్ కుమార్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) ప్రాంతంలో నిందితుడు ట్రావెల్ బ్యాగ్ కొనుగోలు చేసినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా పోలీసులు గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, నిందితుడికి మృతురాలితో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోందని, అయితే ఈ సమాచారాన్ని అధికారికంగా ధృవీకరించాల్సి ఉందని పోలీసులు తెలిపారు. బుధవారం నాడు భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 194 కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు.

# సామాజిక సేవలో ఎస్ జీ ఎస్



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 05 : ఈరోజు ఎస్ జీ ఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,తమ సంస్థ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, (విశాఖపట్నం) బ్రాంచి వారు, నగరంలో ఉన్న వానప్రస్థ వృద్ధాశ్రమ వసతి లో ఉన్న నిరుపేద వృద్ధులకు, వృద్ధ మాతృమూర్తులకు, ఎస్ జీ ఎస్ ఇండియా వారు( సి ఎస్ ఆర్ ) కార్పొరేట్ సామాజిక బాధ్యత తో నెలరోజులకు సరిపడే నిత్యావసర వస్తువులు,పండ్లు,ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస రావు కి అందజేసినారు, ఈ కార్యక్రమంలో ఎస్ జీ ఎస్ ఇండియా డైరెక్టర్ మెహర్ ,బ్రాంచి మేనేజర్ హైగ్రీవ రావు , ల్యాబ్ మేనేజర్ నరేంద్ర , పట్టాభి , శ్రీవాత్సవ్ , శ్రీనివాస్ ,రామారావు , ఉమా మహేష్ ,మరియు గౌరవ్, నాయుడు, నరేష్, రమేష్, సహఉద్యోగులు, ఆనంద్, శ్రీనివాసరావు, రాంకుమార్, వెంకటరావు,వీర్రాజు, నరేష్,సురేష్,తదితరులు, పాల్గొన్నారు.

# విశాఖపట్నం పోర్టు పొల్యూషన్ పై ఎంపీ భరత్ కి వినతి పత్రం అందజేస్తున్న విల్లూరి



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 05 : విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎంపీ కి ఎంపీ భరత్ కి విశాఖపట్నం పోర్టు పొల్యూషన్ పై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ విల్లూరు భాస్కరరావు ఎంపీ భరత్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజలను పోటు పొల్యూషన్ ని తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా ఆయన మాట్లాడడం జరిగింది సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎంపీ భరత్ అతి తొందరలో త్వరలో సమస్యపై చర్యలు చేపడతానని కోర్టు యాజమాన్యంతో మాట్లాడుతానని చెప్పడం జరిగినది.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుదాం విల్లూరి భాస్కర్ రావు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 05 : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో పూర్ణ మార్కెట్ ప్రాంతంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు 35వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ వారి చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగినది అలాగే ప్లాస్టిక్ నివారణపై అవగాహన సదస్సు పెట్టి పూర్ణ మార్కెట్ నుంచి దుర్గాలమ్మ గుడి వరకు ప్లాస్టిక్ గుడ్డ సంచలనే వాడుదాం అనే నినాదాలతో ర్యాలీ చేయడం జరిగినది కార్యక్రమంలో 35 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొచ్చారామిరెడ్డి 35 వ వార్డు తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ భరీ మంగరాజు వార్డ్ సానిటరీ ఇన్స్పెక్టరు శివప్రసాద్ వార్డ్ సానిటరీ సిబ్బంది పలువురు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 05 : మాధవధార వంశీనగర్ కమ్యూనిటీ హాల్ నందు భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా విశాఖ జిల్లా కార్యవర్గ సమావేశం విశాఖ బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు వల్లిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బిజెపి విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు ఎం.ఎం.ఎన్ పరశురామరాజు రాష్ట్ర బిజెపి ఓబిసి ఉపాధ్యక్షులు.. ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ పల్లి శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణ గ్రామ మండల బూత్ ల వారిగా ఓబిసి మోర్చాను మరింత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని కార్యచరణ రూపొందించవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కంటుబుక్తా శ్రీనివాసరావు, కోరుకొండ శ్రీనివాసరావు, పోతిన పైడిరాజు, ఒమ్మి నారాయణరావు, రోణంకి విజయచంద్రుడు, విశాఖ బిజెపి ఓబిసి జిల్లా జనరల్ సెక్రెటరీ సనపల రామకృష్ణ, విశాఖ బిజెపి ఓబిసి ప్రధాన కార్యదర్శి కిలపర్తి సత్యనారాయణ, విశాఖ బిజెపి ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు వీసా వెంకట రమణ, పోతిన ప్రసాదు, గండేపల్లి గౌరీ శంకర్, కొప్పిశెట్టి శంకర్రావు, జిలకర రమణ, ఆడారి శంకర్ , బెహరా యశ్వంత్ కుమార్, లక్క పాల్గొన్నారు.

# మత్స్యకారులందరూ విద్యావంతులు కావాలి!

- వాడ బలిజ యువకుడి విద్యకు వాసుపల్లి రూ 10 వేలు సాయం
- విద్యకు పెద్దపీట వేసింది జగన్ ప్రభుత్వమే
- విద్యార్థులను, యువతను మోసం చేస్తున్న చంద్రబాబు
- ఏడాది పాలనలో చేసిందేమిటి
- కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన వాసుపల్లి



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 05 : ప్రాణాలు పణంగా పెట్టి గంగమ్మ తల్లికి మొక్కుకొని వేటకు వెళ్లే తమ మత్స్యకారుల పిల్లలు విద్యావంతులు కావలసిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 34 వార్డు కార్పొరేటర్, సౌత్ మున్సిపల్ విభాగం అధ్యక్షురాలు తోట పద్మావతి సమక్షంలో వాసుపల్లి తన సొంత నిధులతో 10 వేలు నగదును వాడ బలిజ వర్గానికి చెందిన అరిజాల అప్పారావు కుమారుడి అరిజాల యశ్వంత్ అనే యువకుడి విద్యకు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల్లో నిరక్షరాస్యత అధికంగా ఉండడంతో వారు చేసుకునే వృత్తిలో కూడా మోసాలకి బలైపోతున్నారన్నారు. మత్స్యకారులు అంటే చిన్న చూపు చూసే చంద్రబాబు కూడా వారి హక్కులను కాల రాస్తున్నారని మండిపడ్డారు. వారికి అందాల్సిన జీవన భృతి, మత్స్యకార భరోసా కూడా అర్హులందరికీ ఇవ్వలేదని వాసుపల్లి ఆరోపించారు. మత్స్యకారులు పిల్లలందరూ ఉన్నత విద్య అభ్యసించాలనీ కోరారు. చదువుకుంటేనే గౌరవం, ఉన్నత స్థాయికి ఎదగగలరని వెల్లడించారు. దీని కోసమే నాడు ముఖ్యమంత్రిగా జగనన్న విద్యకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పాఠశాలలు ఆధునీకరణ చేసి, బడికి వెళ్లలేని పేదవాళ్లు కూడా చదువుకునేలా తల్లులందరికీ అమ్మబడి అందించి ఆదుకున్నారన్నారు. కానీ నేడు కూటమి అబద్దాల హామీలతో నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ తల్లుల ఉసురు పోసుకుంటున్నారన్నారు. మహిళలకు ఇచ్చిన ఏ హామీ కూడా అమలు చేయలేకపోతున్నారని దుయ్యబట్టారు. అవినీతిరహితంగా ప్రజల ఖాతాల్లోకి 2 లక్షల 75 వేల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత వైయస్సార్సీపి ప్రభుత్వానిదేనని వాసుపల్లి అన్నారు. ఏడాది పాలనలో చేసిందేమిటని కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నానన్నారు. తమ మత్స్యకారులు అభివృద్ధి సంక్షేమానికి కోత విధిస్తే వారి తరుపున పోరాటం చేస్తానని వాసుపల్లి వెల్లడించారు. వారికి అండగా ఉంటూ మత్స్యకారులలో అక్షరాస్యత పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళా విభాగం స్టేట్ సెక్రెటరీ రేసు అనురాధ, ఎర్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, అంబటి అప్పలరాజు, అనిల్ కుమార్, సూరిబాబు, ధనరాజు, వెంకటరమణ,జోషి, రావులమ్మ,సత్య వతి అమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బడిబాట సన్నాహక సమావేశం





సి కె న్యూస్ జూన్ 5 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:స్థానిక ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్ లర్నింగ్ సెంటర్ భవనంలో బడిబాట సన్నాహక సమావేశం మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఇన్చార్జి ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ముద్రించిన పాంప్లెట్స్ ను ఆవిష్కరించి, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మెరుగైన సదుపాయాల దృష్ట్యా,ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించాలని అన్నారు. పరిశీలకులుగా హాజరైన కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాశాఖ జూన్ 6 నుండి 19 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు పెంచేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని అన్ని గ్రామాల విద్యాభిమానుల సహకారంతో విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 6 నుండి 19 వరకు ప్రతిరోజు నిర్వహించాల్సిన విద్యాసంబంధ కార్యక్రమాల గురించి డాక్టర్ రామ్ధన్ సోదాహరణంగా వివరించారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో నిర్వహిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ఉపాధ్యాయులు మురళి, శ్రీనివాస్, నాగేశ్వరి ,సునంద, శ్రీనివాసరెడ్డి మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సకల సౌకర్యాలు ఏర్పాటు
- ప్రభుత్వ విద్యపై నమ్మకం కల్గించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి
- నారపనేనిపల్లి పాఠశాల పిల్లల రవాణకు సెవెన్ సీటర్ ఆటో ఏర్పాటు
- వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం – వైరా, జూన్ 05:ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని, ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం కనీసం బడి బాట కార్యక్రమంలో మరో 20 మంది విద్యార్థులు నమోదయ్యేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.

గ్రామంలో రిజిస్టర్ ప్రకారం పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు 56 వరకు ఉంటారని, వీరిలో ఈ సంవత్సరం కనీసం 20 మంది ప్రభుత్వ పాఠశాలకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రజలలో విశ్వాసం పెంచాలని అన్నారు.

మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, వారు గొప్ప స్థాయికి ఎదిగారని, మారుతున్న కాలంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన ఏర్పాటు చేశామని అన్నారు. పిల్లలను పాఠశాలలకు తరలించడం కోసం 7 సీటర్ ఆటో లను ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 6 నెలల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని అన్నారు. కోతుల సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓను ఆదేశించారు.

పాఠశాలల్లో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ ల్యాబ్ లను వారం రోజులలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 92 మాత్రమేనని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నామని, మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో బడి బాట కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు వివరించారు. ఖమ్మం జిల్లాలో తక్కువ విద్యార్థుల సంఖ్య ఉన్న 60 ప్రభుత్వ పాఠశాలలపై ఫోకస్ చేస్తూ ప్రజలలో నమ్మకం మళ్లీ తీసుకుని వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.తల్లి తండ్రులు ఒకసారి వచ్చి పాఠశాలలను చూస్తే తప్పనిసరిగా వారి అభిప్రాయం మారుతుందని, ప్రభుత్వ పాఠశాలలను నమ్మి పిల్లలను జాయిన్ చేయాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉమ, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలువర్తిలో రేషన్ డీలర్ దౌర్జన్యాన్ని అరికట్టాలి.

- రేషన్ డీలర్ పై అధికారులు స్పందించి చర్య తీసుకోవాలి.
- నిబంధనలకు విరుద్ధంగా ఇంట్లోనే రేషన్ షాపు నడిపిస్తున్న డీలర్.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 5. యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలోని రేషన్ షాపు డీలర్ కడవేరి నరసింహ వారి ఇంట్లో రేషన్ షాప్ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న సందర్భంగా ఆయన సోదరుడు కడవేరి యాదగిరి రేషన్ బియ్యాని తీసుకోవడానికి వచ్చిన బూడిద గీతపై కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ ఇంట్లో నుంచి బయటికి నెట్టేయడంతో ఎడమ చేయి వేలుకు తీవ్రంగా గాయమైంది ఈ సందర్భంగా మీడియా ద్వారా రేషన్ డీలర్ పై వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బూడిద రాజ్ కుమార్ గీత దంపతులు అధికారులను వేడుకున్నారు

# 36 వార్డులో ర్యాలీ మరియు మొక్కలు నాటు కార్యక్రమం




సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జూన్ 05 : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 36వార్డులో ర్యాలీ మరియు మొక్కలు నాటు కార్యక్రమం కూటమి ప్రభుత్వంలో జెనసేన పార్టీ తరుపున వార్డ్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరావు . బీజేపీ పార్టీ తరుపున వార్డ్ ప్రెసిడెంట్ డీ. హరీష్(మున్నా) . అలాగే తెలుగుదేశం పార్టీ తరుపున బి.ఈశ్వరరావు . మరియు జీవీఎంసీ అధికారులు అయిన శానిటేషన్ ఇన్స్పెక్టర్ టీ . అప్పలరాజు శానిటరి సెక్రటరీ మరియు జీవీఎంసీ సిబ్బందిలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి.....



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- హైకోర్టు తీర్పు ఆధారంగా సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం
- రైతులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి
- వైరా మండలం పూసల పాడు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి,వైరా, జూన్ -05:** రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం వైరా మండలం పూసలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా మనకు వచ్చే భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి చట్టం పరిధి మేరకు కృషి చేయాలని కలెక్టర్ తహసిల్దార్ కు సూచించారు. సాదా బైనామా దరఖాస్తులో భాగంగా లింక్ డాక్యుమెంట్ ఉండాలని, అదే విధంగా సంబంధిత దరఖాస్తులు చట్ట ప్రకారం తప్పనిసరిగా నమోదు చేసి ఉండాలని అన్నారు.

సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా ముందు క్షేత్ర స్థాయిలో భూమి ఎవరి కబ్జాలో ఉందో పరిశీలిస్తామని అన్నారు. డెస్క్ వర్క్ ద్వారా పూర్తి చేసే దరఖాస్తులను వెంటనే పరిష్కరించి డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ హక్కులలో పేరు మార్పు, డబుల్ ఎంట్రీ తొలగింపు వంటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.

ఆర్.ఎస్.ఆర్. వంటి సమస్యలు క్షేత్ర స్థాయిలో భూ సర్వే ద్వారా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. సాదా బైనామా దరఖాస్తులను హైకోర్టు తీర్పు ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లను ప్రభుత్వం అనుమతి ఇచ్చి శిక్షణ అందిస్తున్నదని మన జిల్లాలో 600 మందికి ప్రస్తుతం శిక్షణ అందుతున్నదని, త్వరలోనే గ్రామ కంట సర్వేలు నిర్వహిస్తామని అన్నారు. అసైన్మెంట్ భూముల క్రింద పేదలు ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సానుకూల దృక్పథంతో ఉందని, పెద్దలకు మాత్రం పట్టాలు అందవని కలెక్టర్ తెలిపారు.

అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు అవుతాయని వీటి ద్వారా త్వరలో భూమి లేని వారికి ఇంటి పట్టాలు పంపిణీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేస్తుందని, ప్రజలు, భూ యజమానులు, రైతులు కూడా సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

భూ హక్కుల రికార్డులపై ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే గతంలో కేవలం సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం ప్రకారం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. భూ వివాదాలు ఇక్కడ ఖర్చు లేకుండా పరిష్కారం అవుతాయని కలెక్టర్ తెలిపారు.

రైతులు సంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలని అన్నారు. కోతుల బెడద, వరద వంటి సమస్యలు ఉండవని, 4వ సంవత్సరం నుంచి రైతుకు మంచి ఆదాయం వస్తుందని, అప్పటి వరకు అంతర్ పంటల వల్ల ఆదాయం ఆర్జించవచ్చని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని, ఎక్కడైనా అనర్హులకు ఇండ్లు చేరితే స్థానికులు ఫిర్యాదు చేయాలని వెంటనే లిస్టు నుంచి పేరు తొలగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస రావు, పంచాయతీ కార్యదర్శి ఎన్. శేషు రెడ్డి, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో భూసమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ నర్సాయిగూడెం .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 5.** మీడియాతో మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేపట్టిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,భూ భారతి చట్టం అవగాహనపై గ్రామా గ్రామాన సదస్సులు, ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి,దరఖాస్తులు చేపట్టడం, జరుగుతున్నదనీ. గత ప్రభుత్వంలో ధరణి పేరుతొ రైతులు చాలా ఇబ్బందులు పడ్డారన్న,విషయాన్నీ గ్రహించిన,కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతిని ప్రవేశపెట్టిందని, భూములకు సంబందించిన వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యల పరిష్కరమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. భూ భారతి పోర్టల్ ను రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలిపారు. వలిగొండ మండల ప్రజలు రైతులు భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి అని కోరినారు .

# పర్యావరణ పరిశుభ్రత, పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

- పీపీపిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు
- సంస్థ కార్యదర్శి మోత్కూర్ మల్లేష్ ఆధ్వర్యంలో పాల్గొన్న వివిధ ప్రజాసంఘాల నేతలు




**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అనేది సామాజిక భాద్యత గలిగిన ప్రతిఒక్కరిపై ఉన్నదని పిపిఏపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మోత్కూర్ మల్లేష్ జవహర్ నగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. 2025, జూన్-5, గురువారం రోజు, పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య రక్షణ సమితి(పిపిఏపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు అయిన గందమల్ల యాదయ్య అధ్యక్షతన మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాజీనగర్, దళిత సంక్షేమ భవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సభ సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. మనచుట్టూ ఆవరించుకున్న గాలి, నీరు, వెలుతురులను బట్టి ఉన్న వాతవరణాన్నే పర్యావరణం అంటారని గుర్తుచేశారు. పంచ భూతాలు మనిషి మనుగడకు గుండెకాయ లాంటిదని అన్నారు. ప్రక్రుతిలోని సకల జీవరాశుల పరిరక్షణ పర్యావరణంపైననే ఆధారపడి ఉన్నదని వెల్లడించారు. అటుపర్యావరణ సామాజిక వేత్తలు, మరోవైపు ప్రభుత్వాలు పర్యావరణ పట్ల ప్రజలను అనేక రూపాల్లో చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టిన, ప్రజలలో ఎలాంటి మార్పు రాకపోగ, ఎప్పుడో జరిగే ప్రమాదాలకు, నష్టాలకు ఇప్పటి నుండే ఎందుకనేలా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన చెందారు. రాబోయే తరానికి మంచి సమాజంతో పాటు ఆరోగ్యం, శుభ్రత కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి, పర్యావరణ సమతుల్యత పరిరక్షణకు ప్రతినబూనాలని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో క్యాన్సర్ కు దారిచేసే నాటిన జెట్ ప్రో మొక్కలను తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈపై కార్యక్రమంలో బిఎస్పీ బిర్రు యాకస్వామి, మహిళా విభాగం సుప్రియరెడ్డి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, బీసి సామాజిక నేత వద్దెర నర్సన్న, ముస్లిం వెల్ఫే అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎం.డి.పాషామియా, బహుజన రక్షణ సమితి విజయ్ శంకర్, ఇఫ్టూ షేక్ షావలి, సందీప్, జి.దాసు, యాదగిరి, కరణ్ తదితరులు పాల్గొని, స్థానిక జవహర్ నగర్ లోని రాంకీ చెత్త డంపింగ్ యార్డు, పవర్ ప్లాంట్ల వల్ల ప్రజలకు జరుగుతున్న నష్టాలను తెలియజేశారు. క్యాన్సర్, గుండె శ్వాసకోశ వ్యాదులు, రకరకాల చర్మవ్యాదులు, మహిళల గర్భస్రావాలు, పుట్టుకతోనే పిల్లలకు అంగవైకల్యం లాంటి తదితర ఆరోగ్య సమస్యలతపాటు ఇళ్ళ గోడల పగుళ్ళకు కారణమవుతున్న డంపింగ్ యార్డు, పవర్ ప్లాంట్లు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలా డిమాండ్ చేస్తూ పోరాడిన ప్రజా సంఘాల నాయకులను, కార్యకర్తలను తప్పుడు కేసులకు గురిచేసి, సంవత్సరాల తరబడి కోర్టు చుట్టు తిప్పితూ మనోవేదనకు గురిచేశారని అన్నారు. ఇందులో కొందరు మరణించారని కూడ పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యావరణ చట్టాలను కాలరాస్తున్న పాలకుల విధానాలే పర్యావరణానికి పేద్ద ప్రమాదంగా దాపురించాయని ఎత్తిచూపారు. పర్యావరణ పరిరక్షణకు పాటు పడవలసిన కొంతమంది అధికారులు, ప్రభుత్వ పెద్దలు అనుసరించిన అవినీతి, అక్రమాలు పరాకాష్టకుచేరి, నేడు భూమి, నీరు, గాలి కలుషితమై సమాజం మొత్తం అపరిశుభ్రత, ఆనారోగ్యంతో తల్లడిల్లడానికి కారణమైయ్యారని ఎత్తిచూపారు. మరోవైపు మధ్య భారతదదేశంలో అడవిని, అడవిలోని జీవారాశులను, వారి సంప్రదాయాలను, భూమిని, నీటిని పరిరక్షిస్తున్న ఈదేశ పౌరులైన ఆదివాసుల ప్రాణాలను బలిదీసుకుంటున్న భద్రత బలగాల అమానవీయ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైన పర్యావరణ చట్టాలను అధికారంలో ఉన్న పాలకులు గుర్తించాలని, చట్టబద్ధంగా ఎన్నికనై ప్రభుత్వాలే ఆరోగ్యం, మంచి ఆహారం, నీరు లాంటి సహజ రాశులను ప్రజలకు అందించి, జీవించే హక్కును పరిరక్షించాలని కోరారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు హితువు చెప్పారు. మరోవైపు స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇళ్ళ నుండి సేకరిస్తున్న చెత్తబండ్ల వారికి ప్రభుత్వ అదికారులే డబ్బులు చెల్లించాలని, ప్రజల నుండి డబ్బులు వసూలు చేసే విధానానికి స్వస్థి పలికి తీరాలని డిమాండ్ చేశారు. అప్పుడు మాత్రమే ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను విసిరిపడేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడే సమస్యకు పరిష్కార మార్గం అని తెలియజేశారు.

# ధర్మసాగర్ లో పేకాట రాయుళ్ళు అరెస్టు



**సీకే న్యూస్ జూన్ 5 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు వెళ్లి వారిని పట్టుకొనగా ఎనిమిది మంది కలిసి పేకాట ఆడుతూ అందులో ఆరుగురు పట్టుబడి మరొక ఇద్దరు పారిపోయినారు .

వివరాలు

1. గాజ మురళి తండ్రి రాజయ్య ధర్మసాగర్
2. ముప్పారపు రజనీకాంత్ తండ్రి చిన్న రాజయ్య ధర్మసాగర్
3. మొగిలిచర్ల రమేష్ తండ్రి రాజయ్య ధర్మసాగర్
4. యాట శ్రీనివాస్ తండ్రి వీరయ్య ధర్మసాగర్
5. మెడబోయిన పరశురాం తండ్రి ఉప్పలయ్య ధర్మసాగర్
6. ల్యాగ నవీన్ తండ్రి సారయ్య ధర్మసాగర్.

పారిపోయిన వారు

7. గాజ వెంకటేష్ తండ్రి కుమారస్వామి, ధర్మసాగర్
8. సురుగురి కమలాకర్ తండ్రి చిన్న కుమారస్వామి ధర్మసాగర్.

వీరి వద్దనుండి పేకాట ముక్కలు నగదు 11,660/- రూపాయలు మూడు మొబైల్స్ స్వాధీనం చేసుకోవడం అయినది

పేకాట పట్టుకోవడంలో ధర్మసాగర్ ఎస్ఐలు జానీ పాషా, నరసింహారావు , సిబ్బంది నరేష్, సాయినాథ్, వేణు, దామోదర్ లు పాల్గొని పేకాట ఆడుతున్న వారిని పట్టుకోవడమైనది.

# 100 రోజుల యాక్షన్ పనులలో భాగముగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం

**మునిసిపల్ కార్యలయం నందు మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన కమీషనర్ ఎన్ వసంత**



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మునిసిపల్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం మరియు మునిసిపల్ అధికారులకు మహిళా సంఘాల వారికి మరియు సిబ్బందికి మొక్కలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్ వసంత మాట్లాడుతూ మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని.పరిరక్షించుకుందాం పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా తీసుకొని ఇంటికి ఒక మొక్కని పెంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఇ మాధవ చారి, మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు, ఆర్ ఓ వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ లు, వార్డు ఆఫీసర్స్ జూనియర్ అకౌంటెంట్ లు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్,మునిసిపల్ సిబ్బంది మరియు మెంఫా సి ఓ భార్గవి, మహిళా సంఘాల వారు పాల్గొన్నారు.

# ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు

- ప్రజా సేవలో ఏడాది పూర్తి సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహణ
- అన్నదాన కార్యక్రమం, ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ
- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- హాజరైన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ, మేయర్, కాంగ్రెస్ నేతలు రాయల, మద్దినేని స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఘన విజయం సాధించి ప్రజాసేవలో ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా.. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా తొలుత భారీ కేకును కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కట్ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మేయర్ పునుకొల్లు నీరజ, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యతో కలిసి ప్రసంగించారు. ప్రజా సేవలో ఎంపీ శైలి ఎంతో ప్రత్యేకమని.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జిల్లా చరిత్రలో ఎవరికీ దక్కనంత అఖండ మెజారిటీతో గెలుపొంది.. ప్రణాళికా ప్రకారం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని వివరించారు. ఆ తర్వాత 500 మందికి అన్నదానం చేశారు.

50 మందికి పైగా రక్తదానం..

తలసేమియా వ్యాధిగ్రస్త చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తొలుత కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రక్తదానం చేయడంతో శిబిరం ప్రారంభమైంది. మొత్తం 50 మందికి పైగా రక్తదానం చేశారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, సిబ్బంది సేకరించి ధన్యవాదాలు తెలిపారు.


యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..

యువజన కాంగ్రెస్ బాధ్యులు కే.క్రాంతి, బానోత్ కిరణ్ ఆధ్వర్యంలో నగరంలోని కాలువొడ్డు నుంచి.. గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు..

ఎంపీ రఘురాం రెడ్డి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు.. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారంతా..కృతజ్ఞతలు తెలిపారు.

ఆయా కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, లింగాల రవికుమార్, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పాలేరు, మధిర, ఖమ్మం, సత్తుపల్లి, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, టీపీసీ సభ్యులు,యువజన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు పక్కా కార్యాచరణ అమలు
- బడిబాట, ఇందిరా డెయిరీ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -05:** ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
గురువారం కలెక్టరెట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ, ఇందిరా డెయిరీ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, నూతనంగా చేపట్టిన ఉపాధ్యాయుల నియామకం, వస్తున్న మార్పుల అంశాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు, టాపర్స్ వివరాలతో వీడియోలు రూపొందించి వివరించాలని, ప్రైవేట్ లో తక్కువగా ఫలితాలు వచ్చినా ఎక్కువగా ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు ఎక్కువగా వస్తున్న మనం ప్రచారం కల్పించుకోవడం లేదని, దీనిపై దృష్టి సారించి ముఖ్యమైన కూడలిలో ప్రభుత్వ స్కూల్ సౌకర్యాలు, ఫలితాలు వివరిస్తూ హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. భవిత సెంటర్ లోని పిల్లల కోసం 7 సీటర్ ఆటో ఏర్పాటు చేయాలని అన్నారు.
అనంతరం ఇందిరా డెయిరీ పై సమీక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.
ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ ఎస్. సత్యనారాయణ, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి...

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

- భూ భారతి సర్వే వేగవంతం చేయాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, భూ భారతి సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -05:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, వైరా ఏరియా ఆసుపత్రి, ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు.
ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు, పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అవడానికి వీలులేదని అన్నారు.
అనంతరం భూ భారతి సర్వే పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపడుతున్న ఎర్రుపాలెం మండలం ములుగుమాడు లో సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ఇంతవరకు జరిగిన సర్వే పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరణ... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి.

- కొణిజర్ల మండలం మునగాల గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కొణిజర్ల, జూన్ -05:** గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కొణిజర్ల మండలం మునగాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును తనిఖీ చేసి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను, రిజిస్టర్ లను పరిశీలించి, రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.
హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.
రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోస పూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గిరి, ఆర్.ఐ. రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కోతులకు ఆహారమైన పండ్లు, కూరగాయల మొక్కలను అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున పెంచాలి
- జాతీయ రహదారులు, కెనాల్స్ ల వెంట పెద్ద ఎత్తున అవెన్యూ ప్లాంటేషన్ కు ప్రణాళిక
- వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -05:** ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
గురువారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్లో వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లాలో అనేక చోట్ల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు అర్బన్ పార్క్, ఇతర పల్లె ప్రకృతి వనాలలో ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో తగ్గించాలని అన్నారు.
ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వం వన మహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యం నిర్దేశించారని అన్నారు. ప్రతి శాఖల వారు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. గత 10 సంవత్సరాలలో నాటిన మొక్కలు, వాటి సర్వేయల్ రేట్ వివరాలతో కూడిన నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.
జూన్ నెలలో ముందస్తుగా మొక్కలు నాటేందుకు సైట్ లను జియో కోఆర్డినేట్స్ తో కలిపి గుర్తించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నర్సరీలలో పెంచిన మొక్కలను వనమహోత్సవం క్రింద నాటాలని అన్నారు. మనం ఏ ప్రాంతంలో ఎటువంటి మొక్కలు నాటితే సర్వేయల్ రేట్ అధికంగా ఉంటుందో ప్రణాళికాబద్ధంగా చేయాలని అన్నారు.
గత మూడు సంవత్సరాలలో ఎక్కడ ప్లాంటేషన్ చేశాము అక్కడ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటడం, మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోతుల బెడద కారణంగా అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలు పెద్ద ఎత్తున పెంచాలని, జాతీయ రహదారులు, సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కెనాల్స్, ఇతర నీటిపారుదల ప్రాజెక్టు కెనాల్స్ స్థలంలో మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు.
జిల్లాలో అనుకూలంగా ఉన్న స్థలంలో మంకీ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల నివారణకు క్లాత్ బ్యాగ్ వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.
అనంతరం జిల్లా కలెక్టర్ వనమహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు.
అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ మొక్కలు నాటారు.
ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




మధిర నియోజకవర్గ అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/మధిర, జూన్- 05:** ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అధికారులు చిత్తశుద్ధి తో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్, మధిర రైతు వేదికలో మధిర నియోజకవర్గ వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అందరు ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. అన్ని శాఖల వారు విధిగా సమావేశాలు నిర్వహించుకొని, పరస్పరం సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.
సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో అందేలా చూడాలన్నారు.
రాబోయే వర్షకాలం దృష్టిలో వుంచుకొని శిధిలావస్థలో వున్న భవనాలను గుర్తించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను వ్యక్తిగత శ్రద్ధ తో పూర్తి చేయాలన్నారు.
ఈ సమీక్ష లో వివిధ శాఖలకు చెందిన మధిర నియోజకవర్గ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గ్రీన్ ర్యాలీ.

**జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 05,** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న గ్రీన్ ర్యాలీని సింగరేణి మహిళా కళాశాల నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ కొత్తగూడెం బస్టాండ్ మీదుగా ఐ.ఎం.ఏ హాల్ వరకు నిర్వహించినారు. ఈ యొక్క ర్యాలీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్,ఐఏఎస్ బి. రవీందర్, పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో క్యాప్స నారసంచులను విడుదల చేసి ర్యాలీలో పాల్గొన్న వారందరికీ పంచడంతోపాటు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీలో కేటీపీస్ సింగరేణి
ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర ఉమ్మడి జిల్లా పరిశ్రమల ప్రతినిధులు, సింగరేణి కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.
ఈప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 సందర్భంగా ప్రత్యేక ఉద్దేశ్యమైన ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అంతం చేద్దాం అనే అంశంపై అవగాహన సదస్సు ను బి. రవీందర్, పర్యావరణ ఇంజనీర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఐ.ఎం.ఏ హాల్ నందు నిర్వహించబడినది.
ఈ కార్యక్రమంలో ముందుగా పర్యావరణ ఇంజనీర్ బి. రవీందర్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నియంత్రణ చట్టాలు జిల్లాలో వాటి అమలును, పరిశ్రమలు ప్రజలు వారి దైనందిన జీవితములో తీసుకోవలసిన పర్యావరణ హితమైన చర్యలు గురించి వివరించినారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి వాటి బదులుగా నారా లేదా గుడ్డ సంచులను వాడాలని కోరారు. శ్రీమతి డా. పావని, అధ్యాపకురాలు సింగరేణి స్కూల్, కొత్తగూడెం ప్రభాకర రావు శ్రీనివాస బాబు, చీఫ్
ఇంజనీర్స్, కేటీపీఎస్ వారు మాట్లాడుతూ పర్యావరణహితమైన చర్యలను గురించి త్రిబుల్ ఆర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బి. రవీందర్, పర్యావరణ ఇంజనీర్ నారసంచులను విడుదల చేసి కార్యక్రమంలో
పాల్గొన్న వారికి పంపిణీ చేయడం జరిగినది.
తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కొత్తగూడెం వారి తరపున బి. రవీందర్, పర్యావరణ ఇంజనీర్,సి హెచ్. అజయ్ కుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ

**కళాశాలలో అడ్మీషన్లకు దరఖాస్తుల ఆహ్వానం**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఖమ్మం రూరల్ మండలం, మద్దులపల్లి గ్రామం లోని ఎస్ బి సి ఇ కాంప్లెక్స్ లో గల ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో( ఇంగ్లీష్ మీడియం)ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె శ్రీనివాస్ శర్మ తెలిపారు.
డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహింపబడిన ఇంటర్మీడియెట్(10o2) పరీక్ష 2025 లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. గ్రామీణ ప్రాంత అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1,50,000/- మించకుండా, పట్టణ ప్రాంత అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ. 2,00,000/- మించకుండా ఉండాలని ప్రిన్సిపాల్ డా. శర్మ తెలిపారు.
కళాశాల లో బి.ఏబీలో (హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్,) బి కాం లో (కంప్యూటర్ అప్లికేషన్స్) (బిజినెస్ ఎనలిటిక్స్) బి.ఎస్సీ లో (ఎం.పి.సి) (ఎం.పి.సి.ఎస్) (ఎం.ఎస్.సి ఎస్) (ఎం.బి.జెడ్.సి) (బి.జెడ్.సి)కోర్సులు అందుబాటులో ఉన్నాయని కాగా ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం కింద ఉపాధి అవకాశాలు గల కోర్సులను సైతం ఎంపిక చేసుకోవొచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు.
అభ్యర్థులు కళాశాల లో అందుబాటులో ఉన్న దరఖాస్తునకు పదవ తరగతి మార్కుల మెమో( అటెస్టెడ్), ఇంటర్మీడియెట్ మార్కుల మెమో( అటెస్టెడ్), 01.01.2025 తర్వాత సంబంధిత తహసీల్దార్ చే పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్ పోర్ట్ ఫోటోల ను జతపరిచి తేది. 23.06.2025 సా. 4 గం ల లోగా కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం లో అందజేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.
అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అనుసరించి ఇవ్వబడుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా కె శ్రీనివాస్ శర్మ తెలిపారు.
సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పౌష్టికాహారం,వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ యే సమకూరుస్తుందని, డిగ్రీ అనంతరం ప్లేస్మెంట్ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని
విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఐటిడిఏ పిఓ ను కలిసిన సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్మనపల్లి ఆదినారాయణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 05,** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరం ఆలయ కమిటీ భద్రాచలం ఐటిడిఏ పిఓను కలిసి బాబా వారి ఆలయం ముందు మరియు అన్నప్రసాద సత్రం ముందు వేయదలచిన షెడ్డు నిర్మాణం గురించి ఆయనకు వివరించారు.
ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. ప్రధాన అర్చకులు ఆకెళ్ళ శ్రీరామ్ శర్మ ఆశీర్వచనం చేసి బాబా వారి ప్రసాదం అందజేశారు.
బాబా ఆలయం ముందు, మరియు అన్నప్రసాద సత్రం ముందు వేయదలచిన షెడ్డు నిర్మాణం బ్లూ ప్రింట్ కాపీని జతచేస్తూ వినతిపత్రం అందించారు. ఆయన దీనికి సానుకూలంగా స్పందించారు.
ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కురిచేటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అబ్బి నేని శ్రీనివాసరావు,



కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ కు కేబినేట్ ఆమోదం

- కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆర్థికవేత్త, మాజీ ఆర్బిఐ గవర్నర్, మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ పేరు
- ముఖ్యమంత్రి రేవంత్ కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు
- ప్రపంచ స్థాయిలో మారుమోగునున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతి
- ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు



**సికె న్యూస్ ప్రతినిధి:**భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మార్చింది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి , ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేసింది. క్యాబినెట్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం కు భారత ప్రధాని పేరు నామకరణం చేయడంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించనుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.

### 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం ఈ మైనింగ్ కళాశాల మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడంతో వేలాది మంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషించనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి విశ్వవిద్యాలయం ఒక అమెరికాలో మాత్రమే ఉన్నది.

యూనివర్సిటీలో అందించనున్న కోర్సులు

%ఖ+ (దీ.ూఇ%) ప్రోగ్రాంలో %+వశీశ్రీశీస్త్రవ, జుఅజఱతీశీఅవవత్ఱఅస్త్రీ ూఱఅవఅఎవ, +వశీజూష్ట్రఎంఱఎం, +వశీఎష్ట్రవఎఱర్‌తీఎ, ూ+ (వీ.ూఇ%) ప్రోగ్రాంలో %+వశీశ్రీశీస్త్రవ, జుఅజఱతీశీఅవవత్ఱఅస్త్రీ ూఱఅవఅఎవ, +వశీజూష్ట్రఎంఱఎం, +వశీఎష్ట్రవఎఱర్‌తీఎ, ూష్ట్ర.ఙ% ప్రోగ్రాంలో %ఖ+జ% నిబంధనల ప్రకారం కోర్సులను అందించడంతో పాటు ఇప్పటికే బి.టెక్ ప్రోగ్రాంలో ఉన్న %వీఱఅఱఅస్త్ర జుఅస్త్రఱఅవవతీఱఅస్త్ర, జశీఎజూబ్‌వతీ ూఱఅవఅఎవ ఱ జుఅస్త్రఱఅవవతీఱఅస్త్ర, జుశ్రీవష్ఱతీఱఋఎశ్రీ ఱ జుశ్రీవష్ఱతీశీఅఱఎ జుఅస్త్రఱఅవవతీఱఅస్త్ర, జుశ్రీవష్ఱతీశీఅఱఎం ఱ జశీఎఐఅఱఅఫ్‌ఱశీఅ జుఅస్త్రఱఅవవతీఱఅస్త్ర, ×అటశీతీఎఫ్‌ఱశీఅ ూవఎష్ట్రఅశీశ్రీశీస్త్రవ% లలో ప్రతి కోర్సులో 60 సీట్ల చొప్పున మొత్తం 780 సీట్లతో విద్యనందించడం జరుగుతుంది.

### మంత్రి తుమ్మల కృషి....

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. అలాగే మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రధాతగా, విజన్ కలిగిన నేతగా జిల్లాలో మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు.

### యువతకు ఉద్యోగం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.

### దేశ స్థాయిలో ఖ్యాతి...

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి అన్ని వనరులు అవకాశాలతో పాటు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం పేరు మారు మ్రోగనుంది. కొత్తగూడెంలో బొగ్గుతో పాటు అన్ని సహజ వనరులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఈ జిల్లాలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నవభారత్ లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు.

# నేటి నుంచి సింగరేణిలో ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం.

- ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా చైర్మన్ మరియు ఎం డీ. ఎన్.బలరామ్ ప్రకటన.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 05 ,**

ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుదాం" అనే నినాదం తీసుకున్నారని, దీనిని అనుసరిస్తూ సింగరేణి హైదరాబాద్ కార్యాలయం తో పాటు సింగరేణి లోని అన్ని ఏరియాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా ప్లాస్టింగ్ బాటిల్ల్ను మొత్తానికే వినియోగించొద్దని స్పష్టం చేశారు.

హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి తన సందేశమిచ్చారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపడుతున్నామని, కొన్నిచోట్ల ప్లాస్టిక్ ను వాడటం మానేశారని ,అయినప్పటికీ ఈ ఏడాది ఇచ్చిన ప్రపంచ పర్యావరణ నినాదాన్ని అనుసరించి సింగరేణి కార్యాలయాలు, గనులు, డిపార్ట్ మెంటులలో ప్లాస్టిక్ తో తయారుచేసిన బాటిల్స్, ప్లేట్లు, వస్తువులు తదితరాలపై ఇక సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థలోని అధికారులను, కార్మికులు, ఉద్యోగులు దీనికి సహకరించాలని కోరారు. తమ ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని సూచించారు. పర్యావరణం పట్ల అభిమానంతో తాను ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా 19 వేల మొక్కల్ని నాటానని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని సంస్థ డైరెక్టర్లు, ఇతర కార్మికులు కూడా మొక్కలు నాటడం ప్రారంభించారని ఇది ఎంతో సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 3 మొక్కలు నాటాలని, అటువంటి ఆసక్తి గల వారికి సింగరేణి సంస్థ ఉచితంగా మొక్కలు పంపిణీ చేస్తుందని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి ప్రాంతాల్లో ఎండాకాలం 50 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండేవని, సింగరేణి సంస్థ విస్తారంగా మొక్కలు నాటిన కారణంగా, ఆ మొక్కలు అడవులుగా పెరిగి వాతావరణ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పడిపోయాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కు ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గని ఉన్న అంగుల్ ప్రాంతంలో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్టు స్థానికులు తెలియజేశారని చెప్పారు కనుక అక్కడ కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సింగరేణి సంస్థ సంసిద్ధమవుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) ఎస్ డీ ఎం. సుభాని, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ ) ఎన్.వి. రాజశేఖర్ రావు, ఇంకా వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్యావరణం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ఛైర్మన్ బహుమతుల్ని అందజేశారు. అలాగే కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు జ్యూట్ బ్యాగుల్ని పంపిణీ చేశారు.

# జర్నలిస్ట్ జానీపాషా తండ్రి అఫ్జల్ మియాకు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఘన నివాళులు..



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం జూన్ 05:**జర్నలిస్టు జానీపాష తండ్రి అఫ్జల్ మియా ఇటీవల చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే.. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పాండురంగాపురం నాలుగో డివిజన్లో గల జర్నలిస్టు జానీ పాషా నివాసానికి వెళ్లి అఫ్జల్ మియా చిత్రపట%శీ% వద్ద ఘన నివాళులు అర్పించారు.. అఫ్జల్ మియా చికిత్స అంశాలకు చెందిన విషయాలను అడిగి తెలుసుకున్నారు..నివాళులు అర్పించిన వారిలో రెండవ డివిజన్ కార్పొరేటర్ మాలీదు వెంకటేశ్వర్లు, మాజీ సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మెన్ , ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ అశ్రీఫ్, తదితరులున్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి





సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి .

**సికె న్యూస్ ప్రతినిధి.**గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని, బకాయి పడ్డ ఎనిమిది వారాల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం కలపాక గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని , ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, 8 వారాల బకాయి వేతనాలు చెల్లించాలని నినాదాలు చేశారు. గురువారం జరిగిన ఈ ధర్నాని ఉద్దేశించి గని శెట్టి మాట్లాడుతూ రూ 600 రోజుకి వేతనం చెల్లించాలని పే స్లిప్పులు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. చేసిన పనులకు బిల్లులు చేల్లించక పోవడంతో కూలీల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చెల్లించడం లెదన్నారు గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు దింతో ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి కూలీలను తర్వాత చెల్లిస్తున్నారని తెలిపారు, 40 శాతం సమ్మర్ ఎలవెన్సులు అధికంగా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంటు, మంచినీరు, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తట్టా, పారా, గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. రవాణా చార్జీలు కూడా ఎత్తివేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కార్మికులు అడ్డుకోవాలని గని శెట్టి పిలుపునిచ్చారు. కేటాయిస్తున్న నిధులు కూడా 2019- 20 లో 71 వేల కోట్లు కేటాయించగా 2024 కి వచ్చేసరికి పెంచకపోగా రూ 68వేల కోట్లకు తగ్గించారు. ఉపాధి హామీ కార్మికులు ఐక్యంగా పోరాడి పథకాన్ని కాపాడుకోవాలని అన్నారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించకపోతే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని గని శెట్టి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం: 'ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన' పై అవగాహన ర్యాలీ

**సికె న్యూస్ ప్రతినిధి.** జీవీఎంసీ పరిధి విశాఖ జిల్లా కలెక్టర్/కమీషనర్ గారి ఆదేశాల మేరకు, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జీవీఎంసీ 77వ వార్డు, నమ్మిదొడ్డిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. "బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్" (ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించు) అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలు, అలాగే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించదగిన వస్తువుల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మెడికల్ అధికారి వారి ఆదేశాల మేరకు, 77వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి బట్టు సూర్య కుమారి గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పల రాజు గారు, వార్డు శానిటేషన్ సెక్రటరీస్ అప్పలనాయుడు, కోటేశ్వరరావు, విజయలక్ష్మి మరియు శ్రీనుబాబు గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పోతురాజు, అప్పలరాజు, అశోక్, చిరంజీవి, రమేష్, ఆశాలు, %ా%లు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది, వ్యాపారస్థులు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే నష్టాల గురించి వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమి, నీరు, గాలి ఎలా కలుషితమవుతున్నాయో తెలియజేస్తూ, ప్లాస్టిక్‌కు బదులుగా బట్ట సంచులు, పేపర్ బ్యాగులు, స్టీలు డబ్బాలు వంటి ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని సూచించారు.




అవగాహన కార్యక్రమం అనంతరం, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా నాయకులు, అధికారులు, మరియు ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో మంచి అవగాహన కల్పించడానికి ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# సలార్ 2 ముందు మరోటా..?




రెబల్ స్టార్ ప్రభాస్ సలార్ వచ్చి రెండేళ్లు అవుతుంది. సలార్ 1 సీజ్ ఫైర్ అంటూ ఒక కొత్త సెన్సేషన్ క్రియేట్ చేశాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ ప్రభాస్ కాంబో సినిమా ఎలా ఉండాలో ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా వచ్చింది. ఐతే సలార్ 1 కాదు సలార్ 2 లో అసలు రచ్చ ఉంటుందని తెలుస్తుంది. వరద రాజ మన్నార్ వర్సెస్ దేవల ఫైట్ ఎలా ఉంటుందో సలార్ 2 శౌర్యాంగ పర్వంలో చూడాల్సిందే. ఐతే సలార్ 1 రిలీజ్ చేసే టైం కి సలార్ 2 ని ఏడాదిలో మొదలు పెట్టాలని అనుకున్నారు. కానీ ప్రభాస్ వరుస సినిమాల వల్ల అది కుదరలేదు.సలార్ 1 తర్వాత ప్రభాస్ కల్కి పార్ట్ 1 చేశాడు ప్రస్తుతం రాజా సాబ్, ఫౌజీ సినిమాలు పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉన్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ ఉంటుంది కానీ ఫౌజీ రిలీజ్ ఎప్పుడన్నది తెలియాల్సి ఉంది. ఇక సలార్ 2 విషయం అయితే లెక్క తేలట్లేదు. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా ఎలా లేదన్నా మరో ఏడాది పైన పట్టేలా ఉంది. సో సలార్ 2 ఇప్పుడప్పుడే జరిగేలా లేదు. ఈలోగా ప్రభాస్ కమిటైన సినిమాలు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఐతే ప్రశాంత్ నీల్ తారక్ సినిమా పూర్తి చేసే టైం కి ప్రభాస్ మరో కొత్త సినిమా కమిటైతే మాత్రం ప్రశాంత్ నీల్ సలార్ 2 ని పక్కన పెట్టి తను కూడా వేరే సినిమా చేసే ఛాన్స్ ఉంటుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 కి చిక్కుముడి వీడేలా లేదు. ప్రభాస్, ప్రశాంత్ నీల్ ఇద్దరు కలిసి కనీసం ఏడాదిన్నర రెండేళ్లు టైం కేటాయిస్తేనే సలార్ 2 సినిమా పూర్తవుతుంది. ముఖ్యంగా సలార్ 1 లో మిస్సైంది అనిపించిన ఆ కిక్ ని సలార్ 2 తో ఇవ్వాలని ప్రశాంత్ నీల్ గట్టిగా ఫిక్స్ అయ్యాడు.ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ తో సినిమా పూర్తి చేసే టైం కి ప్రభాస్ కూడా ఫ్రీ అవ్వాల్సి ఉంటుంది. లేదంటే సలార్ 2 ఇంకా లేట్ అయ్యే ఛాన్స్ లు ఉన్నాయి. హొంబలే ప్రొడక్షన్స్ ప్రభాస్ తో 3 సినిమాల అగ్రిమెంట్ చేసుకోగా అందులో సలార్ 2 కూడా ఒకటని తెలిసిందే. ఐతే ప్రభాస్ ఎంత త్వరగా డేట్స్ ఇచ్చి సినిమా పూర్తి చేస్తే అంత మంచిదని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## ఆకాంక్ష పూరి ఆరెంజ్‌లో చంపేసింది



## నేహా ఫ్యాషన్ ప్లేబుక్‌ని రహస్యంగా దొంగిలించిందా?



## నాని ప్యారడైజ్ నెక్స్ట్ స్టేట్మెంట్ ఏంటి..? ఎప్పుడు..?



టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళుతున్నాడు న్యాచురల్ స్టార్ నాని. ఈమధ్యనే హిట్ 3 తో మాస్ హిట్ కొట్టాడు నాని. శైలేష్ కొలను హిట్ ఫ్రాంచైజీలో భాగంగా వచ్చిన హిట్ 3 సినిమా కేవలం థ్రిల్లర్ ఆడియన్స్ ని మాత్రమే కాదు కామన్ ఆడియన్స్ ని కూడా మెప్పించింది. నానికి ఉన్న ఫ్యాన్ బేస్ ఈ సినిమాకు ప్లస్ అయ్యేలా చేసింది. అందుకే సినిమా మంచి వసూళ్లతో విజయ దుందుంభి మోగించింది. ఇక నాని నెక్స్ట్ సినిమా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తుంది. ప్యారడైజ్ అంటూ రాబోతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ స్టేట్మెంట్ ఆడియన్స్ కి పూనకాలు తెప్పించింది. దసరాతో నానిలోని మాస్ యాంగిల్ ని ప్రజెంట్ చేసిన శ్రీకాంత్ ఓదెల ఈసారి దానికి మించి ప్యారడైజ్ లో చూపించబోతున్నాడు. శ్రీకాంత్ ఓదెల మార్క్ మాస్ ఎంటర్టైనర్ గా ప్యారడైజ్ రాబోతుంది. ఐతే ఈ సినిమాలో నాని క్యారెక్టరైజేషన్ కెరీర్ బెస్ట్ గా ఉంటుందని అంటున్నారుం. నాని ఇప్పటివరకు చేసిన పాత్రలన్నీ ఒక లెక్క అయితే ప్యారడైజ్ లో మరో లెక్క అంటున్నారు. నాని ప్యారడైజ్ సినిమా నుంచి నెక్స్ట్ స్టేట్మెంట్ ఎప్పుడు వస్తుందో అని ఫ్యాన్స్ వెయిటింగ్ లో ఉన్నారు. ప్యారడైజ్ ఫస్ట్ స్టేట్మెంట్ అంటూ వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. ముఖ్యంగా సినిమా నేపథ్యం రా అండ్ రస్టిక్ మూవీగా వస్తుందన్న విషయాన్ని క్లారిటీగా చూపించారు. నాని జడలతో కనిపించడం కూడా ఫ్యాన్స్ ఊహలకు అందలేదు. శ్రీకాంత్ ఓదెల ప్యారడైజ్ విషయంలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయట. ఇక సినిమాలో నటిస్తున్న మిగతా కాస్ట్ అండ్ క్రూ ఎవరన్నది చూడాలి. నాని ప్యారడైజ్ సినిమాను నెక్స్ట్ ఇయర్ మార్చి రిలీజ్ లాక్ చేశారు. ఐతే ఈ సినిమాలో హీరోయిన్ ఎవరు.. ప్రతినాయకుడి పాత్రలో ఎవరు నటిస్తున్నారు లాంటి వార్తలపై క్లారిటీ రావాల్సి ఉంది. నాని మాత్రం ప్యారడైజ్ తో చాలా పెద్ద ప్లానింగ్ లో ఉన్నాడని అర్ధమవుతుంది. దసరా సినిమా నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి. ఈ సినిమా తర్వాత నాని సుజిత్ డైరెక్షన్ లో ఒక సినిమా లైన్ లో పెట్టాడు. పవన్ కళ్యాణ్ తో చేస్తున్న ఓజీ సినిమా పూర్తి కాగానే సుజిత్ నాని కాంబో సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది.